క్లుప్తంగా

హరిహర క్షేత్రంలో శిద్దా పూజలు



హరిహరక్షేత్రంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

చీమకుర్తి: ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న దేవతామూర్తులకు విశేష పూజలను నిర్వహించి నూతన వస్త్రాలను అందించారు. ఉగాది ప్రసాదాలను స్వీకరించారు.

సీతారాముల కల్యాణ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరణలో బాలినేని ప్రణీత్ రెడ్డి కావ్య

ఒంగోలు మెట్రో: స్థానిక సీతారాంపురం మామిడి పాలెం కొండ మీద ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో ఈనెల 13 తేదీ శనివారం నుంచి 17 తేదీ బుధవారం వరకు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈమేరకు శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఎనిమిది గంటలకు బాలినేని ప్రణీత్ రెడ్డి కావ్య చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరణ చేశారు. సేవా సమితి అధ్యక్షుడు మొగిలి ఆనందరావు కార్యనిర్వాహక అధ్యక్షుడు ముసునూరి కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు సంత వేలూరు కోటేశ్వరావు నట్టం పురంధర దాసు ప్రధాన కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఆలయ పూజారి రాంబాబు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిగా ఉబ్బా ఆదిలక్ష్మి

చీమకుర్తి: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థిగా ఉబ్బా ఆదిలక్ష్మి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇస్తర్ల శంకర్‌ను నియమించినట్లు ఆయా పార్టీల తరపున సంబంధిత ప్రతినిధులు మంగళవారం తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో సంతనూతలపాడులో పోటీ చేయనున్నట్లు తెలిపారు.


నేడు 'మన ఊరికి మన చంద్రశేఖరన్న'

పెద్దదోర్నాల: మండల పరిధిలోని గంటవానిపల్లె, కొత్తూరు, కటకానిపల్లె, చింతల అగ్రహారం గ్రామాల్లో మన ఊరికి మన చంద్రశేఖరన్న కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు గంటవానిపల్లె, 11 గంటలకు కొత్తూరు, మధ్యాహ్నం 2 గంటలకు కటకానిపల్లె, సాయంత్రం 4 గంటలకు చింతల అగ్రహారం గ్రామాల్లో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని పేల్గొంటారని చెప్పారు.

నేడు అన్నా ఎన్నికల ప్రచారం

మార్కాపురం రూరల్: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం సాయంత్రం 4 గంటలకు మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని ఆ పార్టీ నాయకుడు పోరెడ్డి చెంచిరెడ్డి తెలిపారు. రాజుపాలెం, పెద్దయాచవరం, మొద్దులపల్లి, మన్నెవారిపల్లి, నాయుడుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలతో మమేకమవుతారని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్సై నాయక్

మార్కాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం మండలం కోమటికుంట వద్ద రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా నగదు, బంగారం, ఇతర వస్తువులు తీసుకెళ్తూ పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకూ నిరంతరం వాహనాలపై నిఘా ఉంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడులో మంగళవారం కోదండరామస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న కోదండరామ సీతా లక్ష్మణ సమేత విగ్రగాలకు ఘనంగా ఉగాది గ్రామోత్సవం నిర్వహించారు. వేమా సుబ్బారావు అండ్ సన్స్ ఈ ఉగాది గ్రామోత్సవానికి దాతలుగా వ్యవహరించారు.

ఘనంగా ఉగాది పూజలు



పంచాంగ శ్రవణంలో పాల్గొన్న బ్రహ్మశ్రీ నేలబొట్ల సదా శివయ్య, బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు



జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సావిత్రి



కొత్తపట్నం షిరిడీ సాయిబాబా ఆలయంలో ఉగాది వేడుకలు

ఒంగోలు మెట్రో: శోభ కృత్ కు వీడ్కోలు పలుకుతూ క్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ దేవాలయాలలో పంచాంగ శ్రవణాలు ఏర్పాటు చేశారు. కేశవస్వామి పేట ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం, సంతపేట,లాయర్ పేట షిరిడి సాయిబాబా మందిరాలతో పాటు పలు చోట్ల పూజలు జరిగాయి. జయరాం థియేటర్ దగ్గర బాపూజీ గో సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో, రంగారాయుడు చెరువు ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శుభప్రదం కమ్యూనిటీ భవనం, కొండమీద శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం, మంగమూరు రోడ్డు మర్రి చెట్టు కాలనీ దగ్గర పొలిమేర అభయాంజనేయ స్వామి దేవస్థానం, కేశవ స్వామి పేటలోని లలితానంద రాజీవ్ నగర్ లోని బ్రాహ్మణ వృద్ధాశ్రమంలో వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి, నేలబోట్ల సదాశివయ్య, స్వయంపాకుల కోటేశ్వర శర్మ, పరాంకుశ కేశవాచార్యులు, అగస్త్య రాజు శివ, మహంకాళి మురళీకృష్ణ శర్మ, ములుగుట్ల సుబ్రహ్మణ్యం ప్రముఖుల చేత పంచాంగ శ్రవణం వినిపించడానికి దేవస్థానం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎర్రన్న సాహితీ పరిషత్తు ఆధ్వర్యంలో ఉగాది కవితలు, సీవీఎన్ రీడింగ్ రూంలో ఆలిండియా ఆధ్వర్యంలో, సంగీత నృత్య ప్రదర్శన, రాష్ట్రీయ స్వయం సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏకేవీకే కళాశాలలో, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో, సౌత్ బైపాస్ డి 6 ఎక్స్ వార్తిక కల్యాణ మండపంలో పంచాంగ శ్రవణం, సింగర్స్ శ్రీకృష్ణ మరియు గీతా మాధురి బృందంచే పాటకచేరి, ఈటీవీ జబర్దస్త్ హై పవర్ ఆది చే కామెడీ షో, సంస్కృతి కార్యక్రమాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఒంగోలు మెట్రో: వసంత నవరాత్రుల్లో అమ్మవారి ఆరాధన వలన వాక్కు, శక్తి, సంపదలు లభిస్తాయని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసులు అన్నారు. క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని బెజవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ దేవస్థానంలోని ధర్మపథం వేదిక పై క్రోధి నామ సంవత్సర ఉగాది వసంత నవరాత్రులు అనే అంశంపై ప్రసంగించారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో దేవీ శరన్నవరాత్రులు అమ్మవారికి ఘనంగా నిర్వహిస్తారని అలానే చైత్రమాసంలో వసంత నవరాత్రులు, ఆషాడ మాసంలో వారాహి నవరాత్రులు, మాఘమాసంలో శ్యామల నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందన్నారు. నవరాత్రుల్లో అమ్మవారి ఆరాధన సర్వోత్కృష్టమైనదని తెలిపారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితానికి అన్వయించుకుని మనలో ఉన్న అరిషడ్వర్గాలైన కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్యాలను ప్రతి ఒక్కరు విడనాడినప్పుడే చతుర్విధ పురుషార్థాలైన ధర్మ, అర్థ కామ్య, మోక్షాలు సిద్ధిస్తాయన్నారు. ఆధ్యాత్మిక ప్రవచకులు పొన్నూరు శ్రీనివాసులును బెజవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కేఎస్ రామారావు, శ్రీ కనకదుర్గ ప్రభ ఎడిటర్ డాక్టర్ గంగాధర్ కొచ్చర్ల, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నాగులుప్పలపాడు: క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం ఉదయం నుంచే మండలంలోని అన్ని ఆలయాల్లో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పుగుండూరు గ్రామంలో పోలేరమ్మ అమ్మవారికి విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. ఆలయాలు అన్ని విద్యుత్ కాంతులతో విరాజిల్లాయి. అనంతరం సాయంత్రం చదలవాడ రఘునాయకస్వామి, ఉప్పుగుండూరు వేణుగోపాలస్వామి ఆలయాల్లో ఈవోలు అనీల్, మీనిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. పంచాంగ శ్రవణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, పెద్దలు హాజరయ్యారు.

సావిత్రికి ఉగాది పురస్కారం

నాగులుప్పలపాడు: క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది వేడుకలు సందర్భంగా రచయిత్రిగా, కవయిత్రిగా, ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న కనమర్లపూడి సావిత్రిని ఉగాది పురస్కారంతో సత్కరించారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, కవులు సావిత్రి సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.

ఒంగోలు సెంట్రల్: స్థానిక సుజాత నగర్‌లోని అపెక్స్ పాఠశాలలో ఉగాది ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కె. శివ కోటి రెడ్డి తెలుగు సంవత్సరాది ప్రాముఖ్యత వివరించారు. చిన్నారులు తెలుగు సంప్రదాయం ఉట్టి పడేలా నూతన వస్త్రాలు ధరించి క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ జ్యోతి, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

కొత్తపట్నం: తెలుగువారి నూతన సంవత్సరానికి మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపట్నం రాజుగోపాల్ స్వామి ఆలయం, ఆదికేశవ దేవాలని, నాగేశ్వరస్వామి ఆలయం, నాంచారమ్మ, గంగమ్మ ఆలయాలు, షిరిడి సాయిబాబా ఆలయం, మడనూరులో రామలింగేశ్వరస్వామి, మోటుమాలలో కోదండరామస్వామి, ఈతముక్కల, అల్లూరు ఆలయాల్లో ఉగాది సందర్భంగా ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు చేశారు. గృహాలకు, షాపులకు మామిడి తోరణాలు కట్టి షడ్రుచుల ఉగాది పచ్చడి చేసుకుని, కొత్త దుస్తులు, పిండివంటలు, పూజలతో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఉగాది పచ్చడి చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆధ్యాత్మిక, సాహిత్య సాంస్కృతిక సంస్థలు పంచాంగ శ్రవణాలు ఏర్పాటు చేశాయి. తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు. జీవితంతో శుభాలు కలగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆనందోత్సాహాలతో ఉగాది వేడుక

ఒంగోలు రూరల్: తెలుగు నూతన సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికారు. రైతులు పండించిన ధాన్యం ఇంటికి చేరడం, పొగాకు మంచి ధరతో అమ్మకాలు సాగడంతో హర్షం వ్యక్తం చేశారు. గత సంవత్సరం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్నా.. ఈ ఏడాది కోలుకున్నారు. క్రోధి నామ సంవత్సరం ఉగాది వేడుకలు ఆహ్లాదంగా జరుపుకున్నారు. వేకువనే రామాలయాలు, వేణుగోపాల స్వామి దేవస్థానాలకు భక్తులు చేరుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారి వారి గృహాల్లో వచ్చిన అతిథులకు, బంధువులకు ఉగాది పచ్చడి తినిపించారు. ఆలయ ప్రధాన పండితులు పంచాంగ శ్రవణం చేశారు. వారి వారి నక్షత్రాలను బట్టి, పేరును బట్టి వారికి ఈ సంవత్సరంలో జరిగే మంచి కార్యాలు, జరగనున్న నష్టాలు ఆలయ పండితులు తెలుపగా దుష్టుని చూపు మరలించేందుకు చేపట్టాల్సిన పూజా కార్యక్రమాలను పంచాంగ శ్రవణంలో వినిపించారు. అన్నీ దేవస్థానాల్లో విద్యుత్ దీపకాంతులతో సుందరంగా అలంకరించారు.



నాగులుప్పలపాడు: ఉగాది సందర్భంగా అమ్మవారికి విద్యుత్ ప్రభలు



పంచాంగ శ్రవణంలో అగస్త్యరాజు శివ



పొన్నూరు శ్రీనివాసుల పంచాంగ శ్రవణం



నాగులుప్పలపాడు: విద్యుత్ కాంతులతో ఆలయాలు



కరవదిలోని దేవస్థానలో విద్యుద్దీకరణ

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



మహిళలతో మమేకం స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలినేని శచీదేవి

ఒంగోలు సిటీ: కుల మతాలకు అతీతంగా అర్హతే కొలమానంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మంగళవారం 9వ డివిజన్‌లో మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి మాట్లాడుతూ నగరంలోని 9వ డివిజన్‌లో అభివృద్ధి పనులను అత్యధికంగా చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే గా బాలినేని శ్రీనివాసరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వాసన్న విజయానికి సిద్ధమా అని అడుగగా సిద్ధం అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. స్త్రీలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అత్యధిక ప్రాముఖ్యత నిచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చి అందరి బంధువుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరు పొందారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వాసన్నకు అండగా నిలబడి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అర్హులైన నిరుపేదలందరికీ 25 వేల ఇళ్ళ పట్టాలను వాసన్న అందజేశారని కొనియాడారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వైద్యపరంగా, పింఛన్ పరంగా తన సొంత నిధులతో ఎంతో మందికి సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. జగనన్నకు, వాసన్నకు మనమందరం తోడుగా నిలబడదామన్నారు. అనంతరం నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్త్రీ శక్తి ఎంతో గొప్పదని, మన శక్తి మనకు తెలియదని, అన్ని రంగాల్లో మనమే రాణిస్తున్నామన్నారు. ఉడా చైర్మన్ సింగరాజు మీనా వెంకటరావు మాట్లాడుతూ మళ్ళీ పథకాలు ఇచ్చే అవకాశాలు మీరే ఇవ్వాలన్నారు. 14 సంవత్సరాల సర్వీసు గల బాబు ఇన్ని సంక్షేమ పథకాలు ఎప్పుడైన ఇచ్చారా అని ఎద్దేవా చేశారు. ఒంగోలు ఎమ్మెల్యేగా వాసన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, కార్పొరేటర్లు వెన్నుపూస శోభారాణి, కృష్ణలత, సువర్ణ, డివిజన్ అధ్యక్షుడు పూర్ణాచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటరెడ్డి, నాయకులు గోపాలక్రిష్ణ, శ్రీనివాసరెడ్డి, మరియమ్మ, పున్నయ్య, సురేష్‌రెడ్డి, మాధవరెడ్డి, రవితేజ, శ్రీను, సువర్ణ, బాలక్రిష్ణ, వెంకటరత్నం, భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

8వ డివిజన్‌లో టీడీపీకి షాక్



వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్ రెడ్డి

ఒంగోలు: స్థానిక 8వ డివిజన్‌లో టీడీపీకి షాక్ తగిలింది. మంగళవారం స్థానిక బాలినేని నివాసానికి 8వ డివిజన్‌కు చెందిన జనసేన, టీడీపీకి చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరేందుకు బాలినేని నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి పొందుతూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు నచ్చి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తాము పార్టీలోకి చేరినట్లు హరిదాసుల క్రాంతికుమార్ తదితరులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచించారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు

ఒంగోలు టౌన్: సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా పోలీసులు, కేంద్ర పోలీసు బలగాలు (బీఎస్ఎఫ్)తో కలిసి జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్పీ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు సింగరాయకొండ, సీఎస్ పురం, వెలిగండ్ల, మార్కాపురం టౌన్, జరుగుమల్లి, దోర్నాల పోలీసు స్టేషన్ల పరిధిలో ఫ్లాగ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థితి గతులను పర్యవేక్షించడమే కాకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజల్లో అవగాహన పెంచారు. ప్రశాంతగా ఎన్నికలు జరిగేలా ప్రజలందరూ సహకరించాలని, ప్రతి ఒక్కరూ తప్పని సరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. కేంద్ర పోలీసు బలగాలు (బీఎస్ఎఫ్)తో కలిసి జిల్లా వ్యాప్తంగా ప్రధాన కూడళ్లు, ప్రధాన రహదారులు, బస్సులు, లారీలు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలను నిలిపి పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా తగిన ఆధారాలు లేకుండా తరలించే నగదు, నగలు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభ పెట్టే గిఫ్ట్స్, ఇతరా వస్తువులను స్వాదీనం చేసుకున్నారు. కోడ్ అమల్లో ఉన్నందున ప్రజల ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తమ అవసరాల నిమిత్తం 50 వేల రూపాయలకు మించి నగదు, నగలు తీసుకొని వెళ్ల వద్దని పోలీసు అధికారులు సూచించారు. ఒకవేళ ఏదైనా అత్యవసరమైతే అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను చూపించాలని సూచించారు.

మీలో ఒకడిని... ఆశీర్వదించండి



చంద్రపాలెంలో ప్రచార కార్యక్రమంలో మేరుగు నాగర్జున

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున చంద్రపాలెం గ్రామంలో ×గడపగడపకు మన నాగార్జున అన్న ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ఏ వీధికి వెళ్ళినా హారతుల పట్టి పూలు చల్లి స్వాగతం పలుకుతూ శాలువాలు కప్పి సన్మానించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ త్వరలో రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, ఇన్‌చార్జ్ దుంపా యలమందా రెడ్డి, జెడ్పీటీసీ దుంపా రవణమ్మ, ఎంపీపీ బుడంగుంట విజయ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సర్పంచ్ బొడ్డు రామారావు, ఎంపీటీసీ నల్లూరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు (చీమకుర్తి): స్థానిక మసీదులో ముస్లింలకు మంగళవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచురెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ దుంప యలమందరెడ్డి ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుంపా రవణమ్మ, ఎంపీపీ బుడంగుంట విజయ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, తెల్ల చంద్రశేఖర్, కె. రమణ యాదవ్ , ఎస్. ఈశ్వరమ్మ, దుంప చంద్రశేఖర్ రెడ్డి, గొడుగు మస్తాన్, షేక్ హుస్సేన్, షేక్ రంతుల్లా, దమ్మాల శీను,కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్, కరిముల్లా పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందుకు హాజరైన డాక్టర్ మేరుగు నాగార్జున

ఘనంగా కొలుపులు



ప్రత్యేక పూజలు అందుకుంటున్న అమ్మవారు

దర్శి: మండలంలోని బండివెలిగండ్లలో అంకమ్మతల్లి కొలుపులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని పూల మాలలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో డప్పు వాయిద్యాలతో సంబరాలు చేసుకుని అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నడాక్టర్ వంశీ కృష్ణ

ఒంగోలు టౌన్: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని, పేద గొప్ప తారతమ్యం లేకుండా ప్రతి ముస్లిం సోదరుడు సంతోషంగా పండగ చేసుకోవాలని నగరానికి చెందిన శ్రీరాం సూపర్ స్పెషాలిటీ వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. మంగళవారం ఆసుపత్రి ఆవరణలో 150 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. 10 కేజీల బియ్యం, పంచదార, గోధుమపిండి, ఖర్జూరం, వంట నూనె తదితర 12 రకాల నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. హాస్పిటల్ వైద్యులు శాంత కుమారి, ధీరజ్, మౌనికా రెడ్డి, వెంకటేష్, సరయు, ఏడుకొండలు, దోస్తి ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.